2. పరమాత్ముఁ డిడు నాజ్ఞఁ - పాలింప లేరైరి - అన్నలారా = పూర్వ - పరి శుద్ధత నెడబాసి - పాపాత్ములై పోయి - రన్నలారా ॥మన॥

3. నరవంశజుల కెల్లఁ - [1]తరలెఁ దద్దురవస్థ - అన్నలారా = క్రీస్తు - మర ణంబు మన పాప - హరణంబుఁ గావించు - నన్నలారా ॥మన॥

-పురుషోత్తము చౌదరి

## 296 నమ్మినవారికి రక్షణ

రా -ముఖారి (చాయ : పాపమా దలఁచు సుమీ) తా - ఆది

నమ్మరె నరులార - యేసుని - సమ్మతిగాఁ జేరి = నమ్మిన వారల నిమ్ముగ బ్రోచును - సొమ్ముగ తను జేర్చి ॥నమ్మరె॥

1. యేసు క్రీస్తుకంటెఁ - పోషకు - లెవ్వరు లేరుసుమీ = దోషుల తన దాసులుగాఁ దీసియు - దోసముఁ బాపు సుమీ ॥నమ్మరె॥

2. నరకము నొందక మీ - రయ్యో - నరకము బాధ సుమీ = న్యాయము కాదుసుమి నరులార - నష్టము మీకు సుమీ ॥నమ్మరె॥

3. తండ్రి కొమరుఁడు విమ - లాత్ముఁడు - త్రేకదేవుండు = తండ్రి వలెను మనలను పాలించును - తండ్రిగ నమ్ముదము ॥నమ్మరె॥

4. ధరణిలో నొకఁడైన - చూడరె - ధన్యుడు లేఁడనుచు = దీర్ఘదర్శి దావీదు తెల్పె నిటు - దీనుల కందటికి ॥నమ్మరె॥

5. ప్రభు మన పాపముకై - ప్రాణము - బలిగా - నిచ్చునుగా = పాపము మోసెను మృతియై లేచెను - పాపులఁ బ్రోచుటకై ॥నమ్మరె॥

6. దేవసుతుని రక్తం - అబ్బిన - ద్రోహుల కతిప్రియము = పావన మొనరించును పాపికి నిఁక - జీవనమై యుండున్ ॥నమ్మరె॥

- గెల్లా రామయ్య

[1] కలిగెను



## 297 యేసు క్రీస్తును కొలుచుట

రా - ముఖారి తా - ఆది

యేసు క్రీస్తుని గొల్వ రన్న - యీ జగతిలోన - నెవ్వరు లేరు వాని కన్న = యేసుని వాక్యము - ఎవ్వరి కబ్బునో - దోసము విడి పర - వాసము దొరకును ॥యేసు॥

1. సత్యుఁడు నిత్యుఁడాయ నన్న - యీ సర్వ సృష్టిఁ - జక్కఁగ సలిపి నిలిపె నన్న = వ్యత్యాసము లే -మియు లేకుండఁగ - సత్యుండు చేసెను - సర్వజగం బును॥యేసు॥

2. నిరాకారుఁడు నిశ్చయుఁడన్న - నరుల రక్షింప - నరావతారుఁడై నాఁడన్న = నరుల పాపములఁ - పరిహరించుట - కొరకై మరియ కొడుకై పుట్టెను ॥యేసు॥

3. పరిశుద్ధవంతుఁ డాయ నన్న - ప్రభు యేసు నందఁ - పాపమే గానఁ బడుట సున్న = పరులను గావను - ధరలోఁ దిరిగెను - నరుల నడుమ బహు - నిరపరాధముతో ॥యేసు॥

4. భేదాభేదములు గాని బోధ - నాధుఁడొనరించె - సాధు లెల్లను సంతోషింప = బాధలుఁబడు స - ద్రిక్తులతోడను - సాదర వాక్కులు - జక్కగ పలికెను ॥యేసు॥

5. మహిలోన మనుజు లెవ్వ రైనఁ - జేయ లేనట్టి - మహిమాద్భుతములఁ జేసె నన్న = మహా రోగులను - మఱి మృతులను మహా - మహుండు స్వస్థుల - మఱి గావించెను ॥యేసు॥

6. వర్ణింప వలనుకాని వాఁడు మన కోసర మతడు - మరణమై మరల బ్రతికినాడు = పరలోకమునకు - మరి వేంచేసిన - పరుఁ డగు క్రీస్తుని - పాదముఁ బట్టుము ॥యేసు॥

7. పరిశుద్ధ దూతల నాదముతో - ప్రభు యేసు క్రీస్తు - ప్రకాశ వస్త్ర మహిమలతోఁ = పరమునుండి బహు - త్వరగా వచ్చును - ధరలో నమ్మిన - నరులను బ్రోచును ॥యేసు॥